హైదరాబాద్ వార్త



## మెట్రోరైలు రూ.213.77 కోట్ల అదనపు ఛార్జీలు వసూలు

### స్పష్టం చేసిన కాగ్ నివేదిక



హైదరాబాద్ ఫిబ్రవరి 17ప్రభాతవార్త: ఎల్ అండ్ టి హైదరాబాద్ మెట్రోరైల్ 2020 మార్చి నెలాఖరువరకు రాయితీ ఒప్పందం ప్రకారం కాకుండా ఊహించని దానికంటే ఎక్కువ మొత్తాన్ని ప్రయాణీకుల నుంచి వసూలు చేసినట్లు కాగ్ తప్పుబట్టింది. 2017 నవంబరు నుంచి 2020 మార్చి వరకు రూ.213.77కోట్ల అదనపు ఛార్జీలు వసూలు చేసినట్లు తేల్చింది. ఇదే వివరాలను అసెంబ్లీలో ప్రభుత్వరంగ సంస్థల నివేదికలలో భాగంగా కాగ్ నివేదికను ప్రవేశపెట్టింది. ఎల్ అండ్ టి మెట్రో ప్రయాణీకులకు ఛార్జీల విషయంలో కొంత తక్కువ మొత్తంలో టికెట్‌ను వసూలు చేయాల్సి ఉండిపోయి రూ.227.19 కోట్లను అధికమొత్తంలో ప్రయాణీకుల నుంచి రాబట్టింది. కాగా ఎల్ అండ్ టి మెట్రో చేసిన బకాయిలను భర్తీ చేయడం కోసం ఒప్పంద షరతులను కూడా తుంగలొతొక్కి ఈ మేరకు అధికమొత్తంలో ఛార్జీలు వసూలు చేసినట్లు కాగ్ అక్షింతలు వేసింది. కాగ్ నివేదికలో కొన్ని ఆసక్తికరమైన విషయాలను వెలుగులోకి తీసుకువచ్చింది. ఇందులో ప్రధానంగా మెట్రోకారిడార్ల ఖరారు, మియాపూర్ డిపోకు సంబంధించిన భూసేకరణలో జాప్యం కారణంగా ప్రాజెక్టు నిర్వహణలో జాప్యం జరిగినట్లు పేర్కొంది. అదే విధంగా కారిడార్-2లో ఎంజిబిఎస్ స్టేషన్, ఫలక్‌నుమ స్టేషన్‌ల మధ్య ఆరు స్టేషన్‌లు లేదా 5.12కిలోమీటర్లతో కూడిన గ్రీన్‌లైన్ ఇప్పటికే అసంపూర్తిగా ఉంది. స్టేషన్‌లు, పార్కింగ్, సర్క్యులేషన్ ప్రాంతాలు ఊహించిన విధంగా అభివృద్ధి చేయడం లేదని, తత్ఫలితంగా ప్రాజెక్టు వ్యయం పెరగడానికి కట్టుబడి ఉందని నివేదిక పేర్కొంది. కాగ్ ప్రభుత్వానికి చేసిన సిఫార్సులలో చర్చలకు సిద్దం కావాలని ప్రభుత్వానికి సూచనలు జారీ చేసింది. వాస్తవానికి అనుకున్నట్లుగానే ఫలక్‌నుమ వరకు ప్రాజెక్టుకి సంబంధించిన రీ-మెయిన్ కారిడార్-2ని త్వరగా పూర్తి చేయాలని ప్రణాళికలను సిద్దం మిగతా సిటీ 3వ పేజీలో


## కాంగ్రెస్ స్పోర్ట్స్ సెల్ చైర్మన్‌గా అజారుద్దీన్ తనయుడు అసదుద్దీన్



హైదరాబాద్, ఫిబ్రవరి 17,ప్రభాతవార్త: తెలంగాణ ప్రదేశ్ యూత్ కాంగ్రెస్ స్పోర్ట్స్ సెల్ చైర్మన్ సీనియర్ కాంగ్రెస్ నేత, జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఇంచార్జ్ మహ్మద్ అజారుద్దీన్ తనయుడు మహ్మద్ అసదుద్దీన్ నియమితులయ్యారు. ఈమేరకు ఆయనకు ఇండియన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బివీ.శ్రీనివాస్ శనివారం నియామక పత్రం అందజేశారు. ఈసందర్భంగా అసదుద్దీన్ మాట్లాడుతూ పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలను పార్టీ తప్పక గుర్తిస్తుందని తనకు పార్టీ గుర్తించి ఈపదవిని అప్పగించం సంతోషంగా ఉందన్నారు. . తనుక ఈపదవిని ఇచ్చినందుకు ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గేకు, సోనియా గాంధీ, రాహుల్‌గాంధీకి, సిఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# ఆకస్మిక మృత్యువు

## ఆరోగ్యంగానే కనిపిస్తూ కుప్పకూలిపోతున్నారు




**25 ఏళ్ళ వయసుకే రక్త నాళాల్లో పూడికల కారణంగా గుండె శక్తి సామర్థ్యాలు తగ్గుతున్నాయి. స్టెంట్లు, యాంజియో ప్లాస్టీ చేయించుకునే వారి సంఖ్య పెరుగుతోంది. మధుమేహం, అధిక రక్తపోటు, అధిక బరువు, కొలెస్ట్రాల్ కారణంగానూ గుండె జబ్బులు పెరుగుతున్నాయి. ధూమపానం, పొగాకు ఉత్పత్తులు తీసుకోవడం వల్ల త్వరగా గుండె జబ్బులు వచ్చే ప్రమాదముందని వైద్యులు పేర్కొంటున్నారు.**

మారిన జీవన శైలి, దూమపానం, మాదక ద్రవ్యాల వినియోగం కొంతమంది యువతలో పెరిగిపోయింది. ధూమపానం వల్ల రక్తాన్ని సరఫరా చేసే నాళాలు కుంచించుకుపోయి గుండె నొప్పికి గురవుతున్నట్లు వైద్యులు తెలిపారు. ఆహార అలవాట్ల కారణంగా కొందరికి చిన్న వయసులోనే గుండె జబ్బులు తలెత్తుతున్నాయి. గుండె రక్త నాళాల్లో పూడికలు (బ్లాక్స్) ఏర్పడి కరోనరీ హార్ట్ డిసీజ్‌కు దారితీస్తోంది.

హైదరాబాద్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త: కెనడలో పాత బస్తీకి చెందిన షేక్ ముజమ్మిల్ అహ్మద్ (25) గుండె పోటుతో హఠాన్మరణం చెందారు. ఉస్మానియా యూనివర్సిటీకి చెందిన విద్యార్థి ఛాతిలో నొప్పిరావడంతో తన స్నేహితులు గాంధీ ఆస్పత్రికి తరలించారు. అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఇలా.. నిండు యవ్వనం, రాళ్ల తిన్నా అరిగిపోయే వయసు.. ఉజ్వల భవిష్యత్ ఉన్నవారు.. అలాంటివారు అకస్మాత్తుగా గుండెపోటుకు గురవుతున్నారు. నొప్పి తీవ్ర స్థాయిలో ఉంటుండటంతో ప్రాణాలు వదులుతున్నారు. కొందరు వ్యాయామం చేస్తూ అస్వస్థతకు గురై, ఆసుపత్రులలో చేరి మృతి చెందిన పలు ఉదంతాలు కనిపిస్తూనే ఉన్నాయి. మరికొందరు కొవిడ్‌ను జయించిన అనంతరం ఈ లోకాన్ని వదిలివెళ్తున్న సంఘటనలు జరుగుతున్నాయి. ఛాతిలో ఇబ్బందిగా అనిపిస్తే చాలామంది యువకులు సాధారణమేనని భావిస్తున్నారు. తలనొప్పి వస్తే సొంతంగా మందులు కొనుక్కొని వాడుతున్నారు. కడుపులో నొప్పి వస్తే అసిడిటీ అనుకొని ఇతర వైద్యుల వద్దకు వెళ్తున్నారు. కానీ ఛాతినొప్పిని గుండె సమస్య లక్షణాలని అంచనా వేయలేకపోతున్నారు. దీంతో చికిత్స ఆలస్యమై ప్రాణాపాయ స్థితికి దారితీస్తోందని వైద్యులు చెబుతున్నారు. గుండె నొప్పి ఏ కారణం ఏ లక్షణంతో ఉంటుందో తెలియని పరిస్థితి కూడా దీనికి కారణమని కార్డియాలజిస్టులు పేర్కొంటున్నారు. ప్రస్తుతం కార్డియో వాస్కులర్ జబ్బులు బాగా పెరిగాయి.ముఖ్యంగా మహిళల్లో బాధితుల సంఖ్య ఎక్కువగా ఉంటోంది.

**అసలు గుండెపోటు ఎందుకు జరుగుతుందో తెలుసుకుందాం..**

అన్ని కండరాల్లాగే గుండె కండరాలకీ రక్తాన్ని సరఫరా చేసే ప్రధాన రక్తనాళాలు ఉంటాయి. వాటి ద్వారానే గుండెకు అందాల్సిన ఆక్సిజన్, పోషకాలు అందుతుంటాయి. ఒక వేళ కొవ్వు పేరుకోవడం వంటి కారణాలతో రక్తనాళాలు ఆ పూడుకుపోతే గుండె కండరం చచ్చుబడిపోవడం మొదలవుతుంది. అదే 'గుండెపోటు' రూపంలో కనిపిస్తుంది. ఇలాంటి సమయాల్లో ఎంత వేగంగా గుండెకు అందాల్సిన రక్తాన్ని మళ్లీ పునరుద్ధరించగలిగితే అంతగా గుండెపోటు ప్రభావాన్ని తగ్గించవచ్చు. గుండెపోటుకు గురైన వ్యక్తిని వీలైనంత త్వరగా హాస్పిటల్‌కు తీసుకురావాలంటూ వైద్యులు చెప్పేది అందుకే. అయితే కొందరిలో గుండెకు రక్తాన్ని సరఫరా చేసే ప్రధాన రక్తనాళాలన్నీ పూడుకుపోయి..హాస్పిటల్‌కు చేరేలోపే గుండె కండరం పూర్తిగా చచ్చుబడిపోతే గుండెకే కాదు గుండె నుంచి మన దేహంలోని ఏ అవయవానికీ రక్తం సరఫరా కాదు. ఇలాంటి సమయాల్లోనే రోగి మరణానికి దారితీసే ప్రమాదకరమైన స్థితి ఉందని కార్డియాలజిస్టులు పేర్కొంటున్నారు. అందుకే ముందు నుంచీ జాగ్రత్తలు తీసుకుంటూ పూడిక ఉన్నప్పుడు స్టెంట్ వేయించడం, రక్తాన్ని పలుచబార్చే మందులు వాడటం, అన్ని ప్రధాన రక్తనాళాలూ పూడుకుపోయినప్పుడు అవసరాన్ని బట్టి గుండె శస్త్రచికిత్స చేయించడం వంటివి అవసరమవుతాయని వైద్యులు పేర్కొంటున్నారు.అలాగే గుండెపై కరోనా ప్రభావం చూపిస్తుందని వైద్యులు అంటున్నారు. కరోనా సోకిన తర్వాత చాలా మందికి గుండె సంబంధిత సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. కరోనా వైరస్ గుండె లోపలి కణాలపై దాడి చేసి చంపేయడంతో దాని ప్రభావం గుండె సంకోచ వ్యాకోచాలపై పడుతున్నట్లు వెల్లడిస్తున్నారు.



రోడ్డు సేఫ్టీ వాక్ సందర్భంగా నక్లెస్ రోడ్డులో శనివారం సిపిఆర్ పక్రియను వివరిస్తున్న నగర సిపి శ్రీనివాస్‌రెడ్డి

## ఆత్మహత్మకు పాల్పడిన గృహిణి

మైలార్‌దేవ్‌పల్లి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త : వివాహం జరిగిన పది నెలలకే ఓ నవ వధువు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ యాదగిరి కథనం ప్రకారం.. కర్ణాటకలోని గుల బర్గకు చెందిన శరణప్ప వివాహం పది నెలలు క్రితం నవనీత (19)తో జరిగింది.బతుకు దెరువు కోసం భార్యాభర్తలిద్దరూ కలిసి అత్తాపూర్‌లోని తేజస్వీనగర్‌కు వచ్చారు.నవనీత్ ఇళ్లల్లో పనులు చేస్తుండగా,శరణప్ప లేబర్‌గా పని చేస్తునా న్డు.కాగా శు క్రవారం సాయంత్రం నవనీత్ తేజస్వీనగర్‌లో అద్దెకు ఉంటున్న ఇంట్లో ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది.సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని నవనీత మృత దేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిర్వహించిన కుటుంబ సభ్యులకు అప్పగించారు.ఈ కేసును అత్తాపూర్ పోలీసులు అన్ని కోణాలు నుంచి దర్యాప్తు చేస్తున్నారు.

## తమిళనాడు రోడ్డు ప్రమాదంలో అల్వాల్ వాసి మృతి



మృతుడు శ్రీనివాస్ (ఫైల్‌ఫొటో)

అల్వాల్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త: తమిళనాడులో జరిగిన రోడ్డు ప్రమాదంలో అల్వాల్ ప్రాంతానికి చెందిన ఓ వ్యక్తి మృత్యువాత పడ్డాడు. ప్రమాదానికి సంబంధించి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. దేవుని అల్వాల్ వాస్తవ్యుడు శ్రీ వెంకటేశ్వర కిరాణా దుకాణం యజమాని దేచు శ్రీనివాస్(47)కు లక్కీడిప్‌లో తిరుమల శ్రీవారి దర్శనం దొరికింది. ఈ నెల 13వ తేదీన దర్శనం ఉండడంతో తనతో పాటగా మరో నలుగురు స్నేహితులుతో కలిసి తిరుమలకు కారులో వెళ్ళారు. తిరుపతి దర్శనం అనంతరం అక్కడి నుంచి కేరళలోని శభరిమల దర్శనం చేసుకున్నారు. శభరిమల నుంచి తమిళనాడులోని రామేశ్వరం వెళ్ళడానికి నిర్ణయించుకున్నారు. రామేశ్వరం వెళుతున్న క్రమంలో రామనాథపురం వద్ద శనివారం తెల్లవారు జామును కారు అదుపు తప్పి చెట్టును ఢీకొట్టింది. కారును నడుపుతున్న శ్రీనివాస్ అక్కడిక్కడే మృతి చెందగా మరో నలుగురు వ్యక్తులు రాజారెడ్డి, సంతోష్, రామక్రిష్ణ కాశీలు తీవ్రంగా గాయపడ్డారు.

## కళలతోనే సమాజం కళకళలాడుతోంది

### హాస్యబ్రహ్మ శంకరనారాయణ



రాగరమ్య సంస్థ ఆధ్వర్యంలో జరిగిన సరాగాల సిరి కార్యక్రమాన్ని జ్యోతికి వెలిగించి ప్రారంభిస్తున్న హాస్యబ్రహ్మ శంకరనారాయణ

శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త : కళాప్రదర్శనల వలన సమాజం కళకళలాడుతుందని,కళారంగంలో శ్రీరాగ రమ్య సేవలు ఘనీయమని ప్రముఖ హాస్యావధాని,హాస్యబ్రహ్మ,సీనియర్ పాత్రికేయులు డాక్టర్ శంకర నారాయణ అన్నారు. ప్రముఖ కళాసంస్థ శ్రీరాగరమ్య సంస్థ 5వ వార్షికోత్సవాన్ని పురస్కరిం చుకుని శిల్పారామంలో శనివారం జరిగిన సరాగాల సిరి కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాగరమ్య అధినేత్రి రమ్య తమ బృందాలతో జంట నగరాలతో పాటు శ్రీశైలం,కాణిపాకం వంటి పుణ్యక్షేత్రాలలో అనేక ప్రదర్శనలిచ్చారని, ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి కరోనా వంటి క్లిష్ట సమయంలో కూడా సేవలందించారని రమ్యను ఆయన అభినందించారు. అనంతరం హాస్యబ్రహ్మ శంకరనారాయణ చేసిన హాస్యవల్లరి ప్రేక్షకులను కడుపుబ్బ నవ్వించటం విశేషం. సరాగాల సిరి సంగీత,నృత్య,హాస్య సంగమం వీనుల విందుగా,కన్నుల పండువగా జరిగింది. మలేషియాలో ప్రపంచంలోనే అతి పెద్దదయిన మురుగన్ విగ్రహం వద్ద జరిగిన అంతర్జాతీయ నృత్యోత్సవంలో కూడా విజయవంతంగా ప్రదర్శనల్చిన భావన పెదప్రోలోకు, ఆమె శిష్య బృందానికి రాగరమ్య సంస్థ ఘనసత్కారం చేశారు.

## చిన్నదామెర చెరువులో ఆక్రమణలను పరిశీలించిన ప్రత్యేక అధికారుల బృందం



చిన్నదామెర చెరువు ఎఫ్‌టిఎల్ ఆక్రమణలను పరిశీలిస్తున్న ప్రత్యేక బృందం అధికారులు

దుండిగల్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త: హైకోర్టు ఆదేశాల మేరకు వివిధ చెరువుల అభివృద్ధి, ఆక్రమణలను పరిశీలించేందుకు డిప్యూటీ సోలిసిటర్ జనరల్ ఆఫ్ ఇండియా ప్రవీణ్‌కుమార్, రెవిన్యూ ప్రభుత్వ ప్లీడర్ శ్రీకాంత్‌రెడ్డి నేతృత్వంలో ప్రత్యేక అధికారుల బృందం శనివారం దుండిగల్ గ్రామంలోని చిన్నదామెర చెరువును సందర్శించారు. ఈసందర్భంగా చెరువు ఆధునీకరణతో పాటు ఆక్రమణలను పరిశీలించారు. చెరువు ఆక్రమణలు, చేపట్టిన చర్యలపై నీటిపారుదలశాఖ, రెవిన్యూ అధికారులను వివరాలు అడుగగా ఎఫ్‌టిఎల్, బఫర్‌జోన్ 8ఎకరాల20గుంటలు ఆక్రమణకు గురైనట్లు పేర్కొన్నారు. కార్పొరేట్ ఇంజినీరింగ్ కళాశాల నిర్వాహకులు ఎఫ్‌టిఎల్, బఫర్‌జోన్ ఆక్రమించి పార్కింగ్, క్యాంటీన్, కేఫ్‌టేరియాలతో పాటు మూడు నాలుగు నిర్మాణాలను చేపట్టినట్లు ప్రత్యేక అధికారుల బృందం దృష్టికి తీసుకెళ్ళారు. చర్యల విషయానికి వచ్చేసరికి మౌనం పాటించడం గమనార్హం. కార్యక్రమంలో ఆర్డీవో శ్యామ్‌ప్రకాశ్, తహసీల్దార్ సయ్యద్ మతీన్, డిఇఇ శ్రీనివాస్, ఎఇఇ సారా, ఎడి బుచ్చిరెడ్డి, కమీషనర్ సత్యనారాయణ, టిపివో సాయిబాబా, డిఐ గంగాధర్ పాల్గొన్నారు.

## 24 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్డు



సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే, కార్పోరేటర్

హైదరాబాద్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త: కాచిగూడ డివిజన్‌లోని ఎ.కె.భవన్ వద్ద 24 లక్షల రూపాయలతో నిర్మించనున్న సిసి రోడ్డు పనులకు శనివారం అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, కార్పొరేటర్ కన్నా ఉమారమేష్‌యాదవ్ కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏలాంటి నాణ్యతా లోపాలు లేకుండా గడువులోగా పనులను పూర్తి చేయాలని, ప్రజలు అందుబాటులో రోడ్డును తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బస్తీవాసులు, సీనియర్ నాయకులు ఓం శ్రీప్రకాష్‌శిరీష్ యాదవ్, డివిజన్ అధ్యక్షుడు బీష్మా, టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి

# నాసిరకం మందులపై కొరడా

## మెడికల్‌షాపులు, క్లినిక్‌లపై డిసిఏ మెరుపు దాడులు

**పేరొకరిది.. షాప్ మరొకరిది..** మెడికల్ షాపు ఏర్పాటు చేయాలంటే ఫార్మసీ సర్టిఫికేట్ అవసరం ఉంటుంది. ఆసర్టిఫికేట్ ఆధారంగా అధికారులు లైసెన్స్‌జారీ చేస్తారు. వైద్యం వ్యాపారంగా మారిన క్రమంలో కొంతమంది ఫార్మసీ చేసి ఉన్నత చదువులు చదివేవారికి సంబంధించి ఫార్మసీ సర్టిఫికేట్లను అద్దెరూపేణ తీసుకుని లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకుంటున్నారు. సర్టిఫికేట్‌లో ఉన్న పేరుతోనే లైసెన్స్ మంజూరవుతుంది. సదరు ఫార్మాసిస్టు షాపులో తప్పసరిగా ఉండి మందులు విక్రయించాల్సి ఉంటుంది. కానీ నగరంలోని చాలాషాపుల్లో అవగాహన లేనివారితో మందులను విక్రయిస్తున్నారు.

**నిబంధనలకు విరుద్దంగా నిర్వహించే వారిపై కేసులు నమోదు**

**అద్దె సర్టిఫికేట్‌లతో లైసెన్స్ తెచ్చుకుని పరిజ్ఞానం లేని వ్యక్తులతో మందులు విక్రయం చేపడుతున్నారు. గ్రేటర్ హైదరాబాద్‌లో ఇలాంటి వందలసంఖ్యలో ఉన్నాయి. ముఖ్యంగా బస్తీలు,శివారు ప్రాంతాలలో విచ్చలవిడిగా నడుస్తున్నాయి. వైద్యుడి ప్రిస్కిప్షన్ ఉంటేనే మందులు అందించాలనే ప్రభుత్వ నిబంధన ఉన్నా దానినెవరూ పట్టించుకోవాడం లేదు. తమకున్న బాధను చెప్పి మందులడిగిన వారికి నకిలీవి అంటగడు తూ పెద్ద మొత్తంలో డబ్బులు దండుకుంటున్నారు. అలాగే జనరిక్ మందులపై సైతం ఎక్కువ ధరకు విక్రయిస్తూ అక్రమాలకు పాల్పడున్నారు. అగిడిన వారికి తప్పరశీదులను కూడా ఎవరికీ ఇవ్వడం లేదు.**



హైదరాబాద్, ఫిబ్రవరి 17,ప్రభాతవార్త: మెడికల్ షాపుల్లో నాసీరకం మందులు, విక్రయాలతోపాటు నిబంధనలకు విరుద్దంగా నడుస్తున్న క్లినిక్‌లు, మందుల దుకాణాలపై డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్టేషన్ తెలంగాణ (డిసిఏ) చర్యలు తీసుకుంటున్నారు. తాజాగా రెండురోజుల క్రితం దిల్‌షుఖ్‌నగర్‌లోని క్వావ్ క్లినిక్‌పై డ్రగ్ కంట్రోల్ అధికారులు సోదాలు చేశారు. యాంటీ బయోటిక్స్, యాంటీ అల్సర్ డ్రగ్స్‌లతోపాటు అమ్మకానికి పెట్టిన 52రకాల షాంపిల్స్ మందులను స్వాధీనం చేసుకున్నారు. అలాగే హైదరాబాద్ గోల్కొండ సమీపంలోని ఎస్ఎం పాలి క్లినిక్‌పై దాడులు నిర్వహించారు. అనుమతులు లేకుండా ప్రకటలు ఇవ్వడంతోపాటు, దయాబెటిస్, బ్లడ్‌ప్రెజర్ ట్రీట్మెంట్ అంటూ ప్రజలను తప్పుదోవ పెట్టిస్తున్నట్లు గుర్తించారు. దీంతో క్లినిక్‌ని సీజ్ చేయడంతోపాటు లక్ష విలువైన సహేత్ కేర్ పౌడర్‌ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అలాగే గత వారం చర్లపల్లిలోని ఇండియన్ జినామిక్స్ కంపెనీపై డ్రగ్స్ కంట్రోల్ అధికారులు దాడులు జరిపారు. యాంటీ క్యాన్సర్ డ్రగ్‌తోపాటు యాంటీబయోటిక్ ఇంజక్షన్లు తయారు చేస్తున్నట్లు గుర్తించారు. ఇంజక్షన్ల ద్వారాడిఎన్ఏ దెబ్బతినే అవకాశం ఉన్నట్లుగా నిర్ధారించి అనుమతులు లేకుండా తయారు చేస్తున్న కంపెనీ డైరెక్టర్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఇలా గ్రేటర్‌లోని మెడికల్ షాపుల యజమానులు,క్లినిక్‌లు, మెడికల్ ఏజెన్సీలు ఇష్టారాజ్యంగా వ్యవహారిస్తున్నారు. ఒపక్క మందులదుకాణం,మరోపక్క క్లినిక్‌ను నడిపిస్తూ రెండు చేతులా సంపాదిస్తున్నారు.కార్పొరేట్ ఆస్పత్రికి వెళ్తే ఖర్చు ఎక్కువందని ఇక్కడికి వచ్చేపేద రోగులను అర్హతలేని వైద్యులతో పరీక్షలు నిర్వహిస్తూ వారి ఆరోగ్యంతో ఆటలాడుకుంటున్నారు.

**చెలామణిలో నకిలీ మందులు..**

మెడికల్ షాపుల్లో మార్కెట్ ముందుల విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. వివిధ ప్రాంతాల్లో నాణ్యతా లోపంతో తయారు చేసిన వివిధ రకాల మందులను అమ్మేహోల్‌సేలర్లు అతి తక్కువ ధరపై వీటిని రిటైలర్లకు సరఫరా చేస్తున్నారు. ఈమందుల ధరలు వారికి అసలు ధరకంటే 70శాతం నుంచి 50శాతం వరకు తక్కువతో సరఫరా అవుతాయి. వీటిని బ్రాండెడ్ మందుల ధరతో రోగులకు అంటగడుతున్నారు. ఈమందులనే డాక్టర్లు రాసేలా వారికి నజరానాలు అందిస్తున్నారు. వాస్తవానికి మెడికల్ షాపులకు సరఫరా అయ్యే మందులలో కొన్ని ముఖ్యమైన ముందులు "షెడ్యూల్ హెచ్" హెచ్చరికలతో సరఫరా అవుతాయి. అలాంటి మందులను డాక్టర్ ప్రిస్కిప్షన్ ఉంటేనే విక్రయించాలి. ఈమేరకు రిజస్టర్ మెయింటెన్ చేస్తే కొనుగోలు చేసిన మందులు ప్రతిరోజూ రిజిష్టర్‌లో నమోదు చేయాల్సి ఉంటుంది. ఎలాంటి ప్రత్యేక రిజి స్టర్లు మెయింటెన్ చేయడం లేదు. కొన్ని మెడికల్ షాపుల్లో రాత్రి షాపు మూసే ముందు కొన్నిమందులకు సంబంధించి బిల్లులుకట్ చేస్తూ నిబంధనల నుంచి తప్పించుకుంటున్నారు.

## గోడ కూలి తల్లి, ఇద్దరు పిల్లలకు గాయాలు

- బిల్డర్ నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న నాయకులు
- తృటిలో ప్రాణాలతో బయట పడ్డ కుటుంబం




హైదర్షాకోట్‌లో ఐదవ అంతస్థులోని గోడ కూలి పడడంతో గాయాలపాలైన తల్లి, ఇద్దరు కుమారులు

నార్సింగి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త : భారీ అపార్టుమెంట్‌ను నిర్మిస్తున్న బిల్డర్ నిర్లక్ష్యం వలన నిరుపేద కుటుంబంలోని ముగ్గురు గాయాలపాలయ్యారు. తృటిలో ప్రాణాపాయం నుంచి బయట పడ్డారు. ఈ సంఘటనకు పూర్తిగా బిల్డర్ తప్పిదమే కారణంగా కనిపిస్తుంది. వివరాలలోకి వెళితే... బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ పరిధిలోని హైదర్షాకోట్ పెద్దమ్మగుడి వద్ద ఓ బిల్డర్ ఐదంతస్థుల భవనంను నిర్మిస్తున్నాడు. ఐదో అంతస్థుపై గోడను పెడుతున్న సమయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోలేదు. గోడ పెడుతున్న సమయంలోనే అది కూలిపోయి పక్కనే ఉన్న రేకుల రూంపై పడింది. దీంతో ఆ రేకులు పగిలిపోయి ఇంట్లో ఉన్న తల్లి, ఇద్దరు కుమారులకు గాయాలయ్యాయి. తృటిలో వారు ప్రాణాలతో బయట పడ్డారు. మిగతా సిటీ 3వ పేజీలో

## నౌహీరా షేక్‌పై క్రిమినన్ కేసు

### బండ్ల గణేష్ కొడుకు హరీష్ ఫిర్యాదు

యూసుఫ్‌గూడ, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త : నౌహీరా షేక్‌పై క్రిమినన్ కేసు నమోదైంది. బండ్ల గణేష్ కొడుకు హరీష్ ఫిర్యాదుతో కదిలిన పోలీసులు. అక్రమంగా ఇంట్లోకి ప్రవేశించి బెదిరింపులకు పాల్పడ్డారని షేక్ నౌహీరాపై బండ్ల గణేష్ కుమారుడు హరీష్ ఫిల్మినగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఫిల్మినగర్‌లోని రోడ్డు నెంబర్ 13లో షేక్ నౌహీర ఇంట్లో 2021 నుంచి బండ్ల గణేష్ కుటుంబ అద్దెకు నివాసం ఉంటున్నారు. అయితే 2023లో ఇల్లు అమ్ముతామని నౌహీరా చెప్పడంతో రూ.3 కోట్లు చెల్లించారు. ఆతర్వాత మిగతా డబ్బుకోసం ఏర్పాట్లు చేసుకుంటుండగా ఆ ఇల్లు ఈడీ కేసుల్లో ఉందని తెలిసింది. అనంతరం మిగతా డబ్బు ఇవ్వాలని ఈడీ కేసు క్లియర్ చేసి రిజిస్ట్రేషన్ చేయిస్తానని నౌహీరా చెప్పింది. అయితే ఈనెల 15వ తేదీన మధ్యాహ్నం సమయంలో షేక్ నౌహీరా మరో 10 మందితో అక్రమంగా ఇంట్లోకి ప్రవేశించి వెంటనే ఇల్లు ఖాళీ చేయాలంటూ బెదిరింపులకు పాల్పడ్డారని ఫిల్మినగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## కాంగ్రెస్‌లో సీనియర్ నాయకులకు ప్రాధాన్యత కల్పించాలి

### అల్లాడి గౌరీ శంకర్



సిఎం రేవంత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న కంటోన్మెంట్ కాంగ్రెస్ నేత అల్లాడి గౌరి శంకర్ తదితరులు

అడ్డగుట్ట, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త: కంటోన్మెంట్ నియోజకవర్గం మోండా డివిజన్ రెజిమెంటల్ బజార్ ప్రాంతానికి చెందిన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అల్లాడి గౌరి శంకర్ శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 32 సంవత్సరాల నుంచి కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తూ కంటోన్మెంట్ సనత్ నగర్, సికింద్రాబాద్ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు అనేక కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. పార్టీలో తాను చేపడుతున్న కార్యక్రమాలను దృష్టిలో ఉంచుకొని తమకు సముచిత స్థానం కల్పించాలని సిఎంను కోరినట్లు ఆయన తెలిపారు. అందుకు సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు నంది కంటి రవి, డి.బాబురావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కుల గణన ఆమోదంపై కాంగ్రెస్ సంబురాలు

అల్వాల్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త: కుల గణన తీర్మానాన్ని అసెంబ్లీలో ఏక గ్రీవంగా అమోదించిన నేపథ్యం లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబు రాలు చేసుకున్నాయి. అల్వాల్ అంబే ద్కర్‌నగర్ కాలనీ వద్ద ఉన్న పూలే విగ్రహానికి నేతలు పాలాభిషేకం చేయడం జరిగింది. అసెంబ్లీ ఎన్నికలు సందర్భంగా రాష్ట్ర ప్రజానికానికి ఇచ్చిన హామీని కాంగ్రెస్ సర్కార్ నిలబెట్టుకుందని అల్వాల్ సర్కిల్ ఎ బ్లాక్ పార్టీ అధ్యక్షుడు నిమ్మ అశోక్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రజా రంజక పాలనలో మరో ముందుడుగు పడిందని తెలిపారు. ఎన్నికలు సందర్భంగా ఇచ్చిన హామీలు అన్నింటిని సీఎం రేవంత్ రెడ్డి నిలబెట్టుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు బొబ్బిలి సురేందర్ రెడ్డి, రాజసింహారెడ్డి, సిఎల్ యాదగిరి, చిట్టిబాబు, కొండల్ రెడ్డి, శకుంతలా నాయుడు పాల్గొన్నారు.

## రాజ్యాంగంలో ఎస్సీ రిజర్వేషన్‌కు అవకాశం లేదు



సమావేశంలో మాట్లాడుతున్న సుప్రీంకోర్టు న్యాయవాది నితిన్ మిశ్రమ్

సైఫాబాద్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త: ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణకు రాజ్యాంగంలో అవకాశం లేదని సుప్రీంకోర్టులో వర్గీకరణకు వ్యతిరేకంగా కేసు వాదిస్తున్న న్యాయవాది నితిన్ మిశ్రమ్ చెప్పారు. వర్గీకరణకు సంబంధించిన జడ్జిమెంట్ పెండింగ్‌లో ఉందన్నారు. మాల, మాల సంక్షేమ సంఘాల ఆధ్వర్యంలో శనివారం సైఫాబాద్‌లోని సామ్రాట్ కాంప్లెక్స్ లో ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణపై జరిగిన వాదనలపై ఆయన వివరించారు. వర్గీకరణ ఎందుకు జరగకూడదో సుప్రీంకోర్టులో ఆయన వాదించిన వివరాలను తెలియజేశారు. కోర్టులో రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ చెప్పిన ప్రతి అంశాన్ని వాదించడం జరిగిందన్నారు. రాష్ట్రాలకు వర్గీకరణ చేసే అధికారం లేదని, అయితే పార్లమెంట్‌లో రాజ్యాంగ సవరణ ద్వారా చేస్తారని తాను అనుకోవడం లేదని మిశ్రమ్ చెప్పారు. ఈ సమావేశంలో బిఎస్‌ఐ కన్వీనర్ సర్వయ్య, మాల మాహానాడు జాతీయ అధ్యక్షుడు జి.చెన్నయ్య, మాల సంక్షేమ సంఘం అధ్యక్షుడు బత్తుల రాంప్రసాద్, మాల మహాసభ అధ్యక్షుడు మల్లేల వెంకట్రావ్ పాల్గొనగా, వివిధ ప్రాంతాల నుంచి ఆనేక మంది మాల నాయకులు పాల్గొన్నారు.

## కులగణన తీర్మాణాన్ని చట్టబద్ధం బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టాలి

చిక్కడపల్లి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త: కులగణన తీర్మాణాన్ని చట్టబద్ధం చేయడంతో పాటు బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టాలని బిసి రాజ్యాధికార సమితి అధ్యక్షుడు దాసు సురేశ్ డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అసెంబ్లీలో ప్రవేశపెట్టిన సమగ్ర కులగణన తీర్మానాన్ని స్వాగతిస్తున్నామని, ఇదే సమయంలో అన్ని రాజకీయ పార్టీలు ఈ తీర్మాణానికి మద్దతు తెలపడం హర్షణీయమని అన్నారు. శనివారం బాగ్‌లింగంపల్లిలోని సమితి కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన తెలంగాణ మేధావుల మేథోమధన కార్యక్రమంలో పలు రాజకీయ పార్టీలు, సామాజిక ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు. దాసుసురేశ్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన తీర్మాణం అస్పష్టంగా ఉందని, తీర్మాణం కాకుండా దీనికి జూడిషియల్ కమిషన్ లేదా ప్రత్యేక బిల్లు ప్రవేశపెడితే తెలంగాణ ప్రజానీకానికి మరింత ఉపయోగంగా ఉండేదని అన్నారు. ఈ సమావేశంలో సామాజిక న్యాయం జేఏసీ ఛైర్మన్ ప్రొఫెసర్ ప్రభంజన్‌యాదవ్, ఓబీసీ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం ఛైర్మన్ ఆళ్ళ రామకృష్ణ, బీసీ రాజ్యాధికార సమితి కార్యదర్శి సుధాకర్, వై.బాలకృష్ణ, మహిళా అధ్యక్షురాలు బోనం ఊర్మిళ, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షురాలు బండారు పద్మావతి, ప్రధాన కార్యదర్శి గోశిక స్వప్న, ప్యారసాని దుర్గేష్, వైద్యనాథ్, సికింద్రాబాద్ నియోజకవర్గం కన్వీనర్ బొమ్మనరేందర్, వరంగల్ జిల్లా కన్వీనర్ పొదిల రాజు,పాల్గొన్నారు.

## పేద యువతి పెళ్లికి పుస్తెమెట్టెలు ఇచ్చిన మాజీ సర్పంచ్



వట్టినాగులపల్లి గ్రామానికి చెందిన మొద్దు సుజాత కూతురు పెళ్లికి పుస్తె,మెట్టెలు అందజేస్తున్న మాజీ సర్పంచ్ గొల్ల స్వరూప నాగేష్ యాదవ్

నార్సింగి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త : గండిపేట మండలం వట్టినాగులపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గొల్ల స్వరూప నాగేష్ యాదవ్ శనివారం ఓ పేద యువతి పెళ్లి కోసం పుస్తె,మెట్టెలు అందజేసి తన పెద్దరికంను చాటుకున్నారు. ఐదేళ్ల గ్రామ సర్పంచ్‌గా ఉన్న సమయంలో సైతం నిరుపేదలు పెళ్లికి పిలిచిన వెంటనే పుస్తె,మెట్టులు ఇచ్చి ఆదుకున్నారు. సర్పంచ్ పదవి నుంచి దిగిపోయి 8.ఏళ్ల అయినా ఇంకా తన వద్దకు వచ్చే పేదలను ఒట్టి చేతులతో పంపడం లేదు. తనకు తోచిన రీతిలో ఆర్థిక, వస్త్ర, పుస్తె,మెట్టెల రూపంలో సహాయం చేస్తూ ఆదుకుంటున్నారు. తను రాజకీయాలకు దూరంగా ఉన్నా గ్రామంలోని పేదలకు మాత్రం దగ్గరగానే ఉంటున్నారు. తాజాగా శనివారం మొద్దు సూజత కూతురి వివాహం కోసం పుస్తెమెట్టులు అందజేశారు. మాజీ సర్పంచ్ స్వరూప నాగేష్ యాదవ్ సహాయం చేస్తున్న తీరు పట్ల నిరుపేదలు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. మా ఇంటి పెద్దలాగా మా గ్రామ మాజీ సర్పంచ్ ఎప్పుడూ మాకు అండగా నిలుస్తున్నారని పేర్కొంటున్నారు. ఈ సందర్భంగా స్వరూప మాట్లాడుతూ దేవుడు తన చేత పేదలకు సహాయం చేయిస్తున్నారని, ఇందులో నా గొప్పతనం ఏమీ లేదని వివరించారు. సొంతలాభం కొంత మాని, పొరుగు వారికి తోడ్పడాలని ఓ కవి చెప్పిన విధంగా ప్రతీ ఒక్కరూ తమ చుట్టూ ఉన్న పేదలకు సహాయం చేయాలని అభిప్రాయపడ్డారు. సహాయం చేయడం వలన అనంతమైన సంతృప్తి కలుగుతుందని, దీన్ని అందరూ ఆస్వాదించాలని మాజీ సర్పంచ్ గొల్ల స్వరూప నాగేష్ యాదవ్ పేర్కొన్నారు.

## అనాధ వృద్ధులను ఆదుకోవాలి: ముప్పిడి మధుకర్



అనాథ వృద్ధులకు అన్నదానం చేస్తున్న బిఆర్ఎస్ నేత ముప్పిడి మధుకర్

కంటోన్మెంట్,ఫిబ్రవరి 17 ప్రభాతవార్త: అనాథ వృద్ధులను అధుకునేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని కంటోన్మెంట్ నియోజకవర్గానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ముప్పిడి మధుకర్ తెలిపారు. సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా శనివారం 3వ వార్డు టెక్స్ బుక్స్ కాలలోని ఆర్‌కె. పౌండేషన్‌లోని అనాధ వృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ప్రవీణ్ యాదవ్, సదానంద్ గౌడ్,శేఖర్ ముదిరాజ్, భాస్కర్, నరి ్ ంగ్‌రావ్ తదితరులు పాల్గొన్నారు.

## రాత్రి ఇళ్లలో దొంగతనాలకు పాల్పడే యువకుడికి జైలు

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త: రాత్రివేళలలో దొంగతనాలకు పాల్పడుతూ తప్పించుకుని తిరుగుతున్న ఓ నేరస్థుడికి అరెసుటచేసి రిమాడ్‌కు తరలించిన సంఘటన జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. జీడిమెట్ల సబ్‌ఇన్‌స్పెక్టర్ నాయుడు తెలిపిన ప్రకారం జనగాం జిల్లా వరంగల్ మండలం పాలకుర్తి గ్రామానికి చెందిన ఇతడు ఉపాధికోసం నగర జగద్గిరిగు జగద్గిరిగుట్ట వెంకటేశ్వరనగర్ లోని బాపూజీ హైస్కూల్ సమీపంలో నివసించే పడమటి భరత్‌కుమార్(21) సేల్స్‌బాయ్‌గా పనిచేస్తుంటాడు. దురలవాట్లకు బానిసైన భరత్‌కుమార్ రాత్రివేళలలో తాళాలు వేసిఉన్న ఇళ్లను చూసి దొంగతనాలకు పాల్పడేవాడు. జీడిమెట్ల పరిధిలోని పలు కాలనీలలో ఇలా దొంగతనాలకు పాల్పడుతుండగా పోలీసులకు చిక్కాడు. జీడిమెట్ల పోలీసులు కేసు నమోదుచేసుకుని పడమటి భరత్‌కుమార్‌ను అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించారు. ఈమేరకు జీడిమెట్ల సబ్‌ఇన్‌స్పెక్టర్ నాయుడు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## మొక్కలు నాటండి.. పర్యావరణాన్ని రక్షించండి : డిప్యూటి మేయర్



మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ పుట్టినరోజు సందర్భంగా మొక్కలు నాటుతున్న భారాస నాయకులు

నిజాంపేట్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త : మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షించాలని డిప్యూటి మేయర్ ధనరాజ్‌యాదవ్ పిలుపునిచ్చారు. శనివారం మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ పుట్టినరోజు సందర్భంగా భారాస నాయకులతో కలిసి డిప్యూటి మేయర్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆకుపచ్చని ఆవరణ కోసం పసిడి పచ్చని రాష్ట్రం కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని అన్నారు.

## జూబ్లీహిల్స్ పెద్దమ్మ తల్లి వార్షిక మహోత్సవం



శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ అమ్మవారి 30వ వార్శికోత్సవ రథమహోత్సవంలో పాల్గొన్న ఫౌండర్ ట్రస్టీ, మాజీ శాసన సభ్యులు పీవీఆర్

యూసుఫ్‌గూడ, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త : శ్రీశ్రీశ్రీ జూబ్లీహిల్స్ పెద్దమ్మ తల్లి దేవాలయం 30వ వార్శిక మహోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపా కటాక్ష శ్యామమలకు పాత్రులై తరించారు. ఈ సందర్భంగా ఆలయ ఫౌండర్ ట్రస్టీ పి.విష్ణువర్ధన్‌రెడ్డి కుటుంబ సమేతంగా పాల్గొని పూజలు నిర్వహించారు.

## విద్యుత్ డైరెక్టర్ల వయస్సు 65 ఏళ్లకు పెంచాలి

### 50శాతం పోస్టుల్లో బిసిలకు అవకాశం ఇవ్వాలి : ఆర్.కృష్ణయ్య



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య, గుజ్జకృష్ణ, కుమారస్వామి, వెంకన్నగౌడ్

హైదరాబాద్, ఫిబ్రవరి 17,ప్రభాతవార్త: తెలంగాణ విద్యుత్ సంస్థలైన ట్రాన్స్‌కో,జెన్‌కో, ఎస్పీడిసిఎల్, ఎన్పీడిసిఎల్‌లలో డైరెక్టర్ పోస్టు భర్తీలో బిసిలకు 50శాతం అవకాశం ఇవ్వాలని బిసిసంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి.ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈమేరకు శనివారం కాచిగూడలో విద్యుత్ బిసి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కోడెపాక కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి ముత్యం వెంకన్నగౌడ్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈసమావేశానికి ఆర్. కృష్ణయ్య ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈసందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ విద్యుత్ సంస్థల్లో డైరెక్టర్ల పోస్టుల భర్తీకి జారీ చేసిన ప్రకటనలో ఉమ్మడి రాష్ట్రంలో చేసినటువంటి జీవో ఆధారంగా గరిష్ట వయస్సు పరిమితి 62 నిబంధన పెట్టారని కానీ 2012లో జీవో 18లో తెలిపిన ప్రకారం గరిష్ట వయస్సు 65ఉండేదన్నారు. 2013లో జీవో ను సవరించి గరిష్ట వయస్సును 62పెట్టారని అప్పుడు రిటైర్మెంట్ 58ఏళ్లుగా ఉండేదన్నారు. అయితే తెలంగాణ రాష్ట్రం ఏర్పడానడక ప్రభుత్వ ఉద్యోగుల రిటైర్మెంట్ వయస్సు 61 సంవత్సరాలుగా పెంచిన నేపథ్యంలో డైరెక్టర్ పోస్టులకు గరిష్ట పరిమితిని 62నుంచి 65ఏళ్లకు పెంచాల్సి న అవసరం ఉందన్నారు. అలాగే విద్యుత్ సంస్థల్లో బిసి,ఓసి, ఉద్యోగులు ఛీఫ్ ఇంజనీర్ స్థాయి పదవులు పొందలేకపోతున్నారని అందుకు కారణం పదోన్నతుల్లో ఎస్సీ,ఎస్టీ, ఉద్యోగులకు కలిల్పిస్తున్న రిర్వేషన్లను లోపభూయిష్టంగా అమలు చేదయమేన్నారు. హైకోర్టు, సుప్రీంకోరున్టల ఉత్తర్వుల ప్రకారం 2019లో తెలంగాణ ప్రభుత్వం విద్యుత్ సంస్థల్లో 2014 నుంచి కల్పించిన అన్నిపదోన్నతులను సమీక్షించి బిసి,ఓసి ఉద్యోగులకు న్యాయం చేయాలని ఆదేశించినప్పటికీ ఉత్తర్వులు ఇప్పటికీ అమలకు నోచుకోలేదన్నారు. ప్రస్తుతం విద్యుత్ సంస్థల్లో ఛీఫ్ జనరల్ మేనేర్, ఛీఫ్ ఇంజనీర్ స్థాయి పోస్టుల్లో ఎస్సీ,ఎస్టీ ఉద్యోగులు సుమారు 30మంది అర్హత కలిగి ఉన్నారని బిసిలు కేవలం 8మంది మాత్రమే డైరెక్టర్ పోస్టులకు అర్హత కలిగి ఉన్నారన్నారు. కావున మంత్రి బట్టి విక్రమార్క స్పందించి డైరెక్టర్ పోస్టుల్లో బిసిలకు న్యాయం జరిగేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ, విద్యుత్ ఉద్యోగులు జి.బ్రహ్మేంద్రరావు, పి.యాదగిరి, చంద్రుడు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశం



సమావేశంలో పాలకవర్గం

దుండిగల్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త: అసంపూర్తిగా ఉన్న అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలని దుండిగల్ పురపాలిక ఛైర్‌పర్సన్ సుంకరి క్రిష్ణవేణిక్రిష్ణ పేర్కోన్నారు. పురపాలిక పరిధిలోని అభివృద్ధి పనులపై శనివారం సమావేశమందిరంలో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ప్రధాన సమస్యలు, దీర్ఘ కాలికంగా పరిష్కారంకు నోచుకొని సమస్యల గురించి పాలకవర్గంతో చర్చించారు. వేసవికాలం దృష్టిలో పెట్టుకొని నీటి సమస్య తలెత్త కుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. రానున్న వర్షాకాలంకు ముందుగానే అసంపూర్తిగా ఉన్న మ్యాన్‌హోల్స్, వీధిదీపాలు, వాకింగ్‌ట్రాక్స్, డ్రైనేజీ వ్యవస్థ, అంతర్గత రహదారులను పూర్తి చేయాలన్నారు. పురపాలికవాసులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా మౌళికవసతుల కల్పనకు అధికప్రాధాన్యతనిస్తున్నట్లు పేర్కోన్నారు. కార్యక్రమంలో వైస్‌ఛైర్మన్ పద్మారావు, కమీషనర్ సత్యనారాయణ, కౌన్సిలర్లు శంభీపూర్‌క్రిష్ణ, గోపాల్‌రెడ్డి, మహేందర్ యాదవ్, భరత్‌కుమార్, రమాదేవి, సాయియాదవ్, ఏఈ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## గాంధీనగర్ డివిజన్ సమగ్రాభివృద్ధికి కృషి

### ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్



కార్పొరేటర్ పావనీ వినయకుమార్‌తో కలిసి అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ముఠాగోపాల్

చిక్కడపల్లి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త: గాంధీనగర్ డివిజన్ సమగ్రాభివృద్ధికి తనవంతు కృషి తప్పకుండా ఉంటుందని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. శనివారం స్థానిక కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్‌తో కలిసి రూ.20.75లక్షలతో గాంధీనగర్ డివిజన్ విక్టోరియా కేఫ్ నుంచి ఎస్‌బిఐ చౌరస్తా వరకు నూతనంగా నిర్మించతలపెట్టిన పైప్‌లైన్ నిర్మాణ పనులను లాంఛనంగా ప్రారంభించారు. నియోజకవర్గంలోని అన్ని డివిజన్‌లలో సమస్యల పరిష్కారానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తామన్నారు. కార్పొరేటర్ పావనీ వినయకుమార్ మాట్లాడుతూ ఎస్సార్టీ, నేతాజీ నగర్, పలు సమీపబస్తీలలో చాలా సంవత్సరాలుగా మంచినీటి సరఫరా లోప్రెషర్ సమస్యతో పాటు కలుషిత నీటి సరఫరాపై స్థానికులు చేసిన ఫిర్యాదుల మేరకు జలమండలి అధికారులను సంప్రదదించి నూతన పైప్‌లైన్‌ను మంజూరు చేయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెవైఎం పూర్వ జిల్లా అధ్యక్షుడు ఎ.వినయకుమార్, బిఆర్ఎస్‌యువ నేత ముఠాజైసింహా, వాటర్‌బోర్డు డీజీఎం కార్తీక్‌రెడ్డి, మేనేజర్ కృష్ణమోహన్, వర్క్‌సూపర్‌వైజర్ శంకర్, బిజెపి డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు రత్నాసాయిచంద్, బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.రాకేశ్‌కుమార్, పోతుల శ్రీకాంత్, బిజెపి నేతలు ఆకుల సురేందర్, నేతలు శ్రీకాంత్, విఎస్టీ.రాజు, బాలకృష్ణ, సత్తిరెడ్డి, బ్రిఆర్ఎస్ నేతలు ఆకుల శ్రీనివాస్, పి.సుధాకర్, పాశం రవి, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పాలనలో మహిళలకు బ్రహ్మరథం

### మాజీ ఉప మేయర్ బోరబండ కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్



బోరబండలో మాజీ ఉప మేయర్, బోరబండ కార్పొరేటర్‌ను సన్మానిస్తున్న స్థానిక మహిళలు

యూసుఫ్‌గూడ, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త : కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనలో మహిళలకు బ్రహ్మరథం పడుతున్నారని గ్రేటర్ హైదరాబాద్ మాజీ ఉప మేయర్ బోరబండ కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్ అన్నారు. శనివారం బోరబండ డివిజన్ పరిధిలోని వీకర్ సెక్షన్‌కు చెందిన మహిళా సంఘాలు పెద్దసంఖ్యలో బాబా ఫసియుద్దీన్‌ను కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యంతో ప్రజలు అనేక సమస్యలతో సతమతమౌతున్నారని మళ్లీ ఇందిరమ్మ రాజ్యం వచ్చిందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మహిళలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ పథకాలు అమలు చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. తమను అన్నివేళల డివిజన్ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

## పురిటి పిల్లలకు బేబి కిట్ల పంపిణీ



ఇఎస్ఐ ఆసుపత్రిలో మహిళలకు బేబి కిట్లను పంపిణి చేస్తున్న పల్లవి ఫౌండేషన్ ఛైర్మన్, బిజెపి నాయకులు మల్కా కొమురయ్య, సూపరింటెండెంట్ డా.కమల

నాచారం, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త: మల్కాజిగిరి పార్లమెంట్ పరిధి ఉప్పల్ అసెంబ్లీ నియోజక వర్గం నాచారం ఇఎస్ఐ ఆసుపత్రి మెటర్నిటీ వార్డ్‌లో సూపరెండెంట్ డా.కమలతో కలిసి శనివారం పురిటి పిల్లలకు అవసరమైన బేబి కిట్లను బీజేపీ నాయకులు, పల్లవి ఫౌండేషన్ ఛైర్మన్ మల్కకొమురయ్య అందజేశారు. ఆసుపత్రి పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందికి ఆయన సూచించారు. బాలింతలకు ప్రభుత్వం ద్వార వచ్చే పోషక ఆహారాలు సక్రమంగా అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు వేయించే వాక్సిన్లను సరైన సమయంలో వేయించాలని కొమురయ్య సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విక్రమ్, జిల్లా అధికార ప్రతినిధి సిందునూరి విశ్వశాంత్, నాచారం డివిజన్ అధ్యక్షులు అభిషేక్ గౌడ్, నరేష్, సునిల్ యాదవ్ పాల్గొన్నారు.

## రామక్రిష్ణనగర్‌లో వైభవంగా ఉమామహేశ్వరస్వామి కల్యాణం

### ముగిసిన బ్రహ్మోత్సవాలు





ఉమామహేశ్వరస్వామి కళ్యాణం నిర్వహిస్తున్న దృశ్యం, కళ్యాణ మహోత్సవానికి హాజరైన భక్తులు

సైబరాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త : మధీనగూడ రామక్రిష్ణనగర్‌లోని హరిహర క్షేత్రంలో శనివారం శ్రీ ఉమామహేశ్వర స్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. వేదపండితుల మంత్రోచ్చరణలు, భక్తుల జయజయధ్వానాల మధ్య స్వామివారి కళ్యాణం కన్నులపండుగగా కొనసాగింది. శేరిలింగంపల్లి మండల పరిధిలోని మధీనగూడ రామక్రిష్ణనగర్‌లో గల హరిహర క్షేత్రం దేవాలయంలో గత ఐదు రోజులుగా వార్షిక బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. హరిహర క్షేత్రంలోని శ్రీ ఉమామహేశ్వరస్వామి ఆలయ ద్వాదశ వార్షిక బ్రహ్మోత్సవాలు, షిరిడీ సాయిబాబా ఆలయ దశమ వార్షికోత్సవాలు నిర్వహించారు. బ్రహ్మోత్సవాల చివరి రోజు శనివారం ఉదయం ఉమా మహేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు వేలాది మంది కళ్యాణ మహోత్సవానికి హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. కళ్యాణ మహోత్సవానికి హాజరైన భక్తులకు మధ్యాహ్నం హరిహర క్షేత్రం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ చేశారు. సాయంత్రం మేళతాళాలు, భక్తుల జయజయద్వానాల మధ్య స్వామివారి ఊరేగింపు నిర్వహించారు. రామక్రిష్ణనగర్ కాలనీలో నిర్వహించిన స్వామివారి ఊరేగింపులో స్థానికులు పెద్దఎత్తున పాల్గొన్నారు. రాత్రి దేవాలయం ఆవరణలో పవళింపు సేవను నిర్వహించి బ్రహోత్సవాలను ముగించారు. ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో హరిహర క్షేత్రం ఆలయ కమిటీ అధ్యక్షుడు దొంతుల మోహన్, ఉపాధ్యక్షుడు వై.తిమ్మారెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎన్‌వి.సత్యనారాయణ, సంయుక్త కార్యదర్శి ఎన్.పద్మావతి, కోశాధికారి జె.విజయ్‌కుమార్, ఎక్జిక్యూటీవ్ సభ్యులు పైళ్ల లావణ్య, ఎంవివి.క్రిష్ణారావు, రామక్రిష్ణరావు, జి.వీర్రాజు, కాలనీ ప్రముఖులు, భక్తులు పాల్గొన్నారు.

## కేంద్రంలో బీజేపీని గెలిపించాలి

కంటోన్మెంట్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్తః మారుమూల గ్రామం నుంచి వచ్చి ఎంతోమంది విద్యార్థులను ఉన్నతస్థాయికి తీసుకువెళ్ళానని బీజేపీ మల్కాజ్‌గిరి పార్లమెంట్ నాయకుడు , పల్లవి స్కూల్స్, ఢిల్లీ పబ్లిక్ స్కూల్స్ అధినేత మల్క కొమరయ్య తెలిపారు. ఈస్ట్ మారేడ్‌పల్లి టీచర్స్ కాలనీలోగల జీహెచ్‌ఎంసీ పార్కు, నెహ్రూనగర్ పార్కులలో వాకర్స్‌తో కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. బీజేపీ కేంద్రంలో చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. మరోసారి బీజేపీకి అవకాశం ఇస్తే దేశ చరిత్ర మారిపోతుందని వివరించారు.

## ఉద్యమకారులను గుర్తించడంలో కెసిఆర్ విఫలం

### ప్రజాసంఘాల జేపసీ ఛైర్మన్ గజ్జెల కాంతం





సమావేశంలో మాట్లాడుతున్న గజ్జెలకాంతం, వెంకటస్వామి, పిడమర్తి రవి

హైదరాబాద్, ఫిబ్రవరి 17,ప్రభాతవార్త: గతపదేళ్లలో తెలంగాణ ఉద్యమకారులను గుర్తించడంలో మాజీసిఎం కెసిఆర్ విఫలమయ్యారని సిఎం రేవంత్‌రెడ్డి తెలంగాణ ఉద్యమకారులకు తగిన గుర్తింపు ఇస్తారని ఆశిస్తున్నామని తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ ఛైర్మన్ గజ్జెలకాంతం అన్నారు. ఈమేరకు శనివారం లక్డీకపూల్‌లోని ఓహోటల్‌లో 'తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనం "ఏర్పాటు చేశారు. దీనికి ఎస్సీకార్పొరేషన్ మాజీ ఛైర్మన్ పిడమర్తి రవి, కాంగ్రెస్ నేత కత్తివెంకటస్వామి తోపాటు తెలంగాణ ఉద్యమకారులు, ఎస్సీ,ఎస్టీ బిసి ప్రజాసంఘాల నేతలు పాల్గొన్నారు. ఈసందర్భంగా గజ్జెలకాంతం మాట్లాడుతూ మూజీ ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణ ఉద్యమకారులను అణిచివేసి నోరు మూయించారని ..ప్రశ్నిస్తే కేసులు పెట్టారని విమర్శించారు. ఉద్యమంలో హరీష్‌రావు రెచ్చగొట్టి యువతను ఆత్మహత్యలకు ప్రేరేపించారని విమర్శించారు. కత్తి వెంకటస్వామి మాట్లాడుతూ గత పదేళ్లుగా ఉద్యమకారులకు సరైన వేదిక దొరకలేదని ఎప్పుడు సీట్లు అడుక్కునే పరిస్థితి ఉండేదన్నారు. కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల్లో ఉద్యమకారులకు టికెట్లు కేటాయించలేదని ఆతప్పిదం పార్లమెంట్ ఎన్నికల్లో చేయదని ఆశిస్తున్నామన్నారు. ఉద్యమకారులందరితో ఢిల్లీకి వెళ్ళి సోనియా గాంధీని కలిసే ప్రయత్నం చేస్తామన్నారు. పిడమర్తి రవి మాట్లాడుతూ ఉద్యమకారులకు 250 గజాల భూమి, అమరవీరుల కుటంబాలకు 25వేల పెన్షనన ప్రకటనపై సిఎం రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈనిర్ణయం తెలంగాణ ఉద్యమకారులకు దక్కిన తొలి గుర్తింపుగా ప్రకటించారు. ఉద్యమకారుల పట్ల కెసిఆర్‌కు చిత్తశుద్ధి లేదని ఆయన మరోసారి అధికారంలోకి రాకుండా ఉద్యమకారులంతా కలిసికట్టుగా పోరాటం చేయాలన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు ఒరుగంటి వెంకటేష్, బైరి నరేష్, బిసి సతన్న, కెయు విద్యార్థులు, 33జిల్లాల ఉద్యమకారులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ కళాశాలలో జాబ్‌మేళా

చిక్కడపల్లి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త: బాగ్‌లింగంపల్లి డాక్టర్ బిఆర్. అంబేద్కర్ కళాశాల ప్రాంగణంలో క్యాంపస్ ప్లేస్‌మెంట్ కార్యక్రమం డిగ్రీ చివరి సంవత్సరం పూర్తి చేసుకోబోతున్న వారికి నిర్వహించారు. ప్లేస్‌మెంట్ అండ్ ట్రైనింగ్ అధికారి చాగంటి శ్రీనివాస్ పాల్గొని పలు సూచనలు తెలియజేశారు. ఈ జాబ్‌మేళాలో ఎమ్మెన్సీ కంపెనీలు, టెక్‌మహీంద్రా, క్యూకనెక్ట్, ఎస్‌బిఐ, యాక్సిస్‌బ్యాంక్, లెన్స్‌కార్ట్, జస్ట్ డయల్ కంపెనీకి చెందిన ప్రతినిధులు పాల్గొని జాబ్‌మేళాలో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థుల సామర్థ్యాలను వెలికితీసి ఇంటర్వ్యూలు నిర్వహించి 185 మంది విద్యార్థులను ఎంపిక చేశారు.

